www.aksharadarbar.com
శనివారం 18, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :90 | సంపుటి :02 | పేజీలు : 04 | వెల : 05

హనుమకొండలో కిషన్ రెడ్డి పర్యటన

వరంగల్ ఖమ్మం నల్గొండ శాసనమండలి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలిచిన తమ పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమందర్ రెడ్డి గెలుపు కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం వరంగల్ నగరానికి వచ్చారు. హనుమకొండలోని సత్యం గార్డెన్స్ లో జరిగిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. కిషన్ రెడ్డితో పాటు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీజేపీ నేతలు ఎం ధర్మారావు, రావు పద్మ, సీతారాంనాయక్, గంట రవికుమార్, ఆ పార్టీ నేతలు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

— అక్షర దర్బార్, హనుమకొండ

04

రైటర్ హర్ట్ సీన్ రివర్స్!

- తాజాగా ఓ యాక్సిడెంట్ కేసులో డ్రైవర్ చేంజ్
- రైటర్ తీరుతో బయటపడిన వ్యవహారం
- హైవేలో గల ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- ప్రభుత్వ నిఘా వర్గాల ఆరా

- కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అక్రమార్జనకు ప్రాధాన్యం
- విధుల నిర్వహణలో అందినకాడికి దండుకుంటున్న వైనం

02

పోలీసు శాఖలోని కొందరు అధికారులు, సిబ్బంది కాసుల సేకరణే కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం మార్గాలను వెతుకుతున్నారు. విధుల నిర్వహణలో అందిన కాడికి దండుకుంటున్నారు. వివిధ కేసుల్లో సాధ్యమైనంతవరకు డబ్బు గుంజడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇల్లీగల్ కలెక్షన్స్ లో పోటీ పడుతున్నారు. తాజాగా ఓ పోలీసు స్టేషన్ లో జరిగిన ఘటన ఇందుకు అద్దం పడుతుంది. ఓ యాక్సిడెంట్ కేసులో డ్రైవర్ ను మార్చినందుకు స్టేషన్ అధికారులు ఆర్థిక లబ్ధితో సంతృప్తి పడ్డారు. అయితే తనను చిన్న చూపు చూశారని ఠాణా రైటర్ హర్ట్ అయ్యారు. ఇంకేముంది సీన్ రివర్స్ అయ్యింది. జరిగిన భాగోతం బయటకు వచ్చింది. దీంతో చివరకు పోలీసులు అసలు డ్రైవర్ ను కేసులోకి తెచ్చి గప్ చుప్ అయ్యారు.

- అక్షర దర్బార్, నిఘా విభాగం

కేయూ వీసీపై విజిలెన్స్ విచారణ

02

ప్రభుత్వం ఆదేశాలు జారీ
అకుట్ ఫిర్యాదుతో నిర్ణయం

కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేష్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. గత మూడేళ్లలో కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేష్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ టీచర్ల సంఘం గత జనవరి 14, 24న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ కార్యదర్శికి అందజేసిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

- అక్షర దర్బార్, హనుమకొండ

మంత్రివర్గ సమావేశం వాయిదా

సందిగ్ధత మధ్య రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. శనివారం సాయంత్రం రాష్ట్ర కేబినెట్ సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఏజెండాను కూడా సీఎస్ శాంతికుమారి సిద్ధం చేశారు. అయితే అటు ఎమ్మెల్సీ ఎన్నికలు, ఇటు సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో కేబినెట్ మీటింగ్ జరిపేందుకు ఈసీ అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన పంపింది. ఎన్నికల సంఘం జవాబు కోసం వేచి చూసిన రాష్ట్ర మంత్రివర్గానికి సాయంత్రం వరకూ ఎటువంటి స్పందన రాకపోవటంతో మంత్రివర్గ భేటీ రద్దు చేశారు.

02

– అక్షర దర్బార్, హైదరాబాద్

అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

రైటర్ హార్ట్..
సీన్ రివర్స్..!
యాక్సిడెంట్ కేసులో డ్రైవర్ చేంజ్

- కొందరు పోలీసు అధికారులు, సిబ్బంది అక్రమార్జనకు ప్రాధాన్యం
- విధుల నిర్వహణలో అందినకాడికి దండుకుంటున్న వైనం
- రైటర్ తీరుతో బయటపడిన వ్యవహారం
- హైవేలో గల ఓ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన
- ప్రభుత్వ నిఘా వర్గాల ఆరా

అక్షర దర్బార్, నిఘా విభాగం:

పోలీసు శాఖలోని కొందరు అధికారులు, సిబ్బంది కాసుల సేకరణే కర్తవ్యంగా వ్యవహరిస్తున్నారు. అక్రమార్జన కోసం అక్రమ మార్గాలను వెతుకుతున్నారు. విధుల నిర్వహణలో అందిన కాడికి దండుకుంటున్నారు. వివిధ కేసుల్లో సాధ్యమైనంత వరకు డబ్బు గుంజడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇల్లీగల్ కలెక్షన్స్ లో పోటీ పడుతున్నారు. తాజాగా ఓ పోలీసు స్టేషన్ లో జరిగిన ఘటన ఇందుకు అద్దం పడుతోంది. ఓ యాక్సిడెంట్ కేసులో డ్రైవర్ ను మార్చినందుకు స్టేషన్ అధికారులు ఆర్థిక లబ్ధితో సంతృప్తి పడ్డారు. అయితే తనను చిన్న చూపు చూశారని ఠాణా రైటర్ హర్ట్ అయ్యాడు. ఇంకేముంది సీన్ రివర్స్ అయ్యింది. జరిగిన భాగోతం బయటకు వచ్చింది. దీంతో చివరకు పోలీసులు అసలు డ్రైవర్ ను కేసులోకి తెచ్చి గప్ చుప్ అయ్యారు.

ఏం జరిగిందంటే...

ప్రభుత్వ నిఘా వర్గాలకు అందిన సమాచారం ప్రకారం... ఇటీవల యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఓ కుటుంబం కారులో ములుగు జిల్లాలోని ఓ ఆలయాన్ని సందర్శించింది. దర్శనం అనంతరం సాయంత్రం కారులో యాదాద్రి భువనగిరి జిల్లాకు బయలుదేరారు. ఈ క్రమంలో వరంగల్ నగరానికి చేరుకోకముందే జాతీయ రహదారిలోని ఓ గ్రామం వద్ద ఆగి ఉన్న లారీని ఆ కుటుంబం ప్రయాణిస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ఓ చిన్నారి మృతి చెందగా పలువురు గాయపడ్డారు. స్థానిక పోలీసులు విచారణ జరిపి లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేశారు. అయితే భూపాలపల్లి జిల్లాకు చెందిన లారీ వెంట ఆ సమయంలో ఉన్న డ్రైవర్ కు లైసెన్స్ లేదు. అతడే లారీ ఓనర్ కూడా. ఈయనకు డ్రైవింగ్ లైసెన్స్ లేదు. దీనిపై మధ్యవర్తుల చొరవతో స్థానిక పోలీసు స్టేషన్ అధికారులకు, లారీ డ్రైవర్ కం ఓనర్ మధ్య మొదట ఓ అవగాహన కుదిరింది. దీంతో లారీ ఓనర్ సూచించిన లైసెన్స్ గల మరో డ్రైవర్ పేరును పోలీస్ అధికారులు కేసులో చేర్చినట్లు తెలిసింది. ఆ తర్వాత లారీ రిలీజ్ కోసం పోలీసు అధికారులు రవాణా శాఖ వద్దకు పంపారు. ఇందుకు ప్రతిఫలంగా ఓ అధికారికి రూ.30 వేలు, ఇంకో అధికారికి రూ.12 వేలు ముట్టినట్లు ప్రచారంలో ఉంది.

తర్వాత ఏమైందంటే..

లారీ ఓనర్ రవాణా శాఖ నుంచి రిలీజ్ ఆర్డర్ పొంది యాక్సిడెంట్ జరిగిన సంబంధిత పోలీస్ స్టేషన్ కు చేరుకుని స్టేషన్ రైటర్ ను కలిశాడు. అప్పటికే ఈ స్టేషన్ కు చెందిన అధికారుల్లో ఇద్దరికి డబ్బు ముట్టిందనేది ప్రచారంలోకి రావడంతో ఈ విషయమై రైటర్ లారీ ఓనర్ వద్ద ప్రస్తావించి ఆర్థిక పరంగా తనను చిన్నచూపు చూస్తున్నట్లుందని గరం అయ్యాడని తెలిసింది. లారీ ఓనర్ భయంతో డ్రైవర్ మార్పు జరిగిన విషయం బయట పెట్టాడు. ఇది వెలుగులోకి రావడంతో అప్పటికే ఆర్థిక లబ్ధి పొందిన స్టేషన్ అధికారులు సైతం చివరకు ఈ యాక్సిడెంట్ సమయంలో లారీ వెంట ఉన్న లైసెన్స్ లేని డ్రైవర్ కం ఓనర్ పేరును కేసులో చేర్చాల్సి వచ్చింది. సదరు డ్రైవర్ కం ఓనర్ ఆ తర్వాత తన లారీ రిలీజ్ కోసం రవాణా శాఖ నుంచి మరో రిలీజ్ ఆర్డర్ పొందాల్సి వచ్చింది. డ్రైవింగ్ లైసెన్సు లేని తన స్థానంలో లైసెన్స్ గల మరో డ్రైవర్ పేరును కేసులో చేర్చడానికి ఖర్చు పెట్టుకున్నా తీరా ఫలితం లేకుండా పోవడంతో లారీ డ్రైవర్ కం ఓనర్ ఆఖరుకు కొద్ది రోజుల క్రితం జైలుకు వెళ్లినట్లు సమాచారం. తమ దృష్టికి రావడంతో ఓ నిఘా విభాగం అధికారులు ఈ కేసుపై తాజాగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అయితే ఓ కేసు విషయంలో పోలీసు అధికారులు, సిబ్బంది వ్యవహరించిన తీరు ప్రస్తుతం చర్చనీయమైంది.

కేయూ వీసీపై
విజిలెన్స్ విచారణ

- ప్రభుత్వం ఆదేశాలు జారీ
- అకుట్ ఫిర్యాదుతో నిర్ణయం

అక్షర దర్బార్, హనుమకొండ:కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రమేష్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఈ మేరకు ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం శనివారం ఉత్తర్వులు విడుదల చేశారు. గత మూడేళ్లలో కాకతీయ యూనివర్సిటీ వీసీ తాటికొండ రమేష్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని అసోసియేషన్ ఆఫ్ కాకతీయ యునివర్సిటీ టీచర్ల సంఘం గత జనవరి 14, 24 న రాష్ట్ర ముఖ్యమంత్రి, విద్యాశాఖ కార్యదర్శికి అందజేసిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో శనివారం ఆ సంఘం జనరల్ సెక్రటరీ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ గత మూడేళ్లలో వీసీ తాటికొండ రమేష్ టీచర్లు, విద్యార్థుల వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ అనేక అక్రమాలకు పాల్పడ్డారని, అనేక సార్లు గతంలో కేయూ పాలక మండలికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని అన్నారు. చివరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ ఉత్తర్వులను దిక్కరిస్తూ, యూనివర్సిటీ చట్టానికి వ్యతిరేకంగా, యూజీసీ నిబంధనలు తుంగలో తొక్కి 16 మంది రిటైర్ ఫ్యాకల్టీలను అడ్జంట్ ఫ్యాకల్టీలుగా నియమించి నెలకు రూ.8 లక్షలు చొప్పున ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని అన్నారు. కేయూ ఏఆర్ గా పనిచేస్తూ అక్రమంగా కేయూ భూమిలో ఇండ్లు కట్టుకున్న వారిని ల్యాండ్ కమిటీ తొలగించినా కూడా ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడంతో ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని, అక్రమార్కులను ప్రోత్సహిస్తూ సాగిన వీసీ పాలనపై ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని అన్నారు. గత నెల రోజులుగా ఎలక్షన్ కోడ్ ఉన్నా అక్రమంగా తనకు ఇష్టం వచ్చినట్లు బదిలీలు, పాలన పదవులు చేస్తూ వీసీ పక్షపాత వైఖరి ప్రదర్శించారని అన్నారు. వీసీపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశమైంది.

మంత్రివర్గ సమావేశం వాయిదా

- ఈసీ నుంచి రాని ఆన్సర్

అక్షర దర్బార్, హైదరాబాద్: సందిగ్ధత మధ్య రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. శనివారం సాయంత్రం రాష్ట్ర క్యాబినెట్ సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించిన విషయం తెలిసిందే. ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ శాంతికుమారిసిద్ధం చేశారు. అయితే అటు ఎమ్మెల్సీ ఎన్నికలు, ఇటు సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో క్యాబినెట్ మీటింగ్ జరిపేందుకు ఈసీ అనుమతి కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన పంపింది. ఎన్నికల సంఘం జవాబు కోసం వేచి చూసిన రాష్ట్ర మంత్రివర్గానికి సాయంత్రం వరకూ ఎటువంటి స్పందన రాకపోవటంతో మంత్రివర్గ భేటీ రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినేట్ భేటీ జరపాలని నిర్ణయించారు. ఎల్లుండిలోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లాలని నిర్ణయించారు. వాయిదాతో సీఎం సహా మంత్రులు సచివాలయం నుంచి వెళ్లిపోయారు.

ఎంసెట్ లో
సత్తా చాటిన మణి శరణ్

- తొలి ప్రయత్నంలోనే ఉత్తమ ర్యాంకు

తల్లిదండ్రులతో మణిశరణ్ రెడ్డి

అక్షర దర్బార్, కొడకండ్ల: జనగామ జిల్లా కొడకండ్ల మండలం రేగుల గ్రామానికి చెందిన మణి శరణ్ రెడ్డి తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో సత్తా చాటాడు. మొదటి ప్రయత్నంలోనే ఉత్తమ ర్యాంకు దక్కించుకున్నాడు. శనివారం విడుదలైన తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో 1048 అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. సుమారు 2.55 లక్షల మంది విద్యార్థులు రాసిన ఈ పరీక్షల్లో తొలి ప్రయత్నంలోనే మణిశరణ్ రెడ్డి ఉత్తమ ర్యాంకు సాధించడంపై తల్లిదండ్రులు రాంరెడ్డి-కిరణ్మయి, అమ్మమ్మ-తాత గాదె కృష్ణారెడ్డి-సబిత, కళాశాల యాజమాన్యం సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో కష్టపడి చదివి ఈ ర్యాంకు సాధించానని, భవిష్యత్ లో సైంటిస్ట్ అవ్వాలనేది తన కల అని మణిశరణ్ తెలియజేశారు. ఉస్మానియా లేదా జేఎన్టీయూలో మణిశరణ్ రెడ్డికి సీటు వచ్చే అవకాశం ఉంది. గతంలో మణిశరణ్ పాలిసెట్ లో స్టేట్ 2వ ర్యాంక్ సాధించాడు. ఇటీవల ఇంటర్ ఫలితాల్లో 1000 మార్కులకుగాను 988 సాధించాడు. చదువులో మొదటి నుండి మణిశరణ్ ముందజలో ఉండేవాడని తల్లిదండ్రులు తెలిపారు.

డీజీపీని కలిసిన రఘునందన్

- వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని ఫిర్యాదు

అక్షర దర్బార్, హైదరాబాద్: బీఆర్ఎస్ మెదక్ పార్లమెంటు అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయాలని డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు మెదక్ లోక్ సభ స్థానం బీజేపీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో వెంకట్రామిరెడ్డి పాత్ర ఉందని మాజీ డీసీపీ రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో వెంకట్రామిరెడ్డికి సంబంధించిన రూ.3 కోట్లు తరలించినట్లు రాధాకిషన్ రావు స్టేట్మెంట్ ఇచ్చారని అన్నారు. అయినా వెంకట్రామిరెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని డీజీపీ రవిగుప్తాను కలిసి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ఫిర్యాదు చేశారు. పొంగులేటి వియ్యంకుడని అని ఆయనను అరెస్ట్ చెయ్యడం లేదా? అనే విషయంపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా సాక్ష్యాలు ఉన్నా కూడా అరెస్ట్ చెయ్యడం లేదని అన్నారు. ఈరోజు ఈ కన్ఫెషన్ కాపీలన్నింటిని డీజీపీకి సమర్పించానని చెప్పారు. ఆధారాలున్నా ఎందుకు అరెస్టు చేయడం లేదని అడిగితే ఈ విషయం తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని, కచ్చితంగా తగు చర్యలు తీసుకుంటామని డీజీపీ చెప్పారని అన్నారు.

ఎవరెస్టును అధిరోహించిన పరకాల యువకుడు

ఎవరెస్టు బేస్ క్యాంపుపై తెలంగాణ తల్లి, త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఏకు చిరంజీవి

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ రాజిపేట కాలనీకి చెందిన ఏకు చిరంజీవి ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించి రికార్డు సృష్టించాడు. మొక్కవోని పట్టుదలతో కేవలం 8 రోజుల్లోనే ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం ఎవరెస్ట్ బేస్ క్యాంపుని అధిరోహించాడు. ప్రపంచ చరిత్రలోనే మొదటిసారిగా ఎవరెస్ట్ శిఖరం బేస్ క్యాంప్ మీద తెలంగాణ తల్లి చిత్రపటాన్ని ఆవిష్కరించిన మొదటివ్యక్తిగా రికార్డు క్రియేట్ చేశాడు. అదే విధంగా మువ్వన్నెల జెండా రెపరెపలాడించి, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్, భగత్ సింగ్ చిత్రపటాలని ఆవిష్కరించి ప్రపంచ నలుమూలల దేశ ఔన్నత్యాన్ని ఘనంగా చాటి చెప్పాడు. కాగా, 2022లో ఉత్తరాఖండ్ కేదార్ కంఠ పర్వతం మీద 13500 అడుగుల ఎత్తులో తెలంగాణ తల్లి చిత్ర పటాన్ని ఆవిష్కరించి నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్ నెలకొల్పిన ఘనత కుడా చిరంజీవి పేరిట ఉంది. ఈ సందర్భంగా తెలంగాణ కీర్తిని ప్రపంచానికి చాటిన చిరంజీవిని పరకాల పట్టణ ప్రజలు అభినందించారు.

ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన ఏకు చిరంజీవి

ఎక్సైజ్ పోలీసుల ముసుగులో అక్రమ వసూళ్లు..

ఇద్దరు నకిలీల అరెస్టు

అక్షర దర్బార్, కోదాడ: ఇద్దరు వ్యక్తులు నకిలీ పోలీసుల ముసుగులో అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. రహదారిపై వెళ్తున్న వాహనదారులను లక్ష్యంగా చేసుకుని తాము పోలీసులమని చెప్పి బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేసిన ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంటలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. ఏపీలోని జగ్గయ్యపేట మండలం గండ్రాయికి చెందిన ఇస్మాయిల్ వ్యక్తిగత పనుల కోసం బైక్ పై కోదాడకు వచ్చి తిరుగు ప్రయాణం అయ్యాడు. మార్గమధ్యలో దొరకుంట సమీపంలో నడిగూడెం మండలం రత్నవరానికి చెందిన బెల్లంకొండ వినయ్, కోదాడకు చెందిన మతిన్ అడ్డగించారు. తాము ఎక్సైజ్ పోలీసులమని, తనిఖీ చేయాలని బెదిరింపులకు పాల్పడ్డారు. కొద్దిసేపు హడావిడి చేసి గంజాయి తాగినట్లు బాధితుడిపై అభియోగం మోపారు. అతడి నుంచి రూ.4500 నగదు, సెల్ఫోన్ లాగేసుకుని పరారయ్యారు. వీరి ప్రవర్తనపై అనుమానించిన బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించి నకిలీ పోలీసులుగా గుర్తించి, రిమాండ్కు తరలించినట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

నార్కట్ పల్లిలో ఇదే సీన్..

కొద్ది రోజుల క్రితం నార్కట్ పల్లిలో ఇలాంటి ఘటనే జరిగింది. ఓ యువతి ఎలాగైనా తన గ్రామంలో పేరు తెచ్చుకోవాలని పోలీస్ ఆఫీసర్ గా ప్రజల్లో చలామణి కావాలని నిశ్చయించుకుంది. ఇందుకోసం ఆర్పీఎఫ్ పోలీసులు ధరించే యూనిఫాం కొనుగోలు చేసి, నకిలీ ఐడీ కార్డును తయారు చేసుకుని రైల్వే పోలీసు అవతారమెత్తింది. తనకు రైల్వేలో ఎస్సైగా ఉద్యోగం వచ్చిందని తల్లిదండ్రులను, గ్రామస్తులను నమ్మించి ఏడాది కాలంపాటు శంకర్ పల్లి రైల్వే స్టేషన్ కు విధుల నిమిత్తం వెళ్లి వస్తున్నట్లు నటించింది. ఎక్కడికి వెళ్లినా యూనిఫాంలోనే వెళ్తూ ప్రముఖులతో ఫొటోలు దిగుతూ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసేది. చివరకు పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది.

మాట్లాడుతున్న మంద భాస్కర్

ఉపాధి హామీ పనుల్లో జాడలేని సౌకర్యాలు

అక్షర దర్బార్, కేసముద్రం : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనుల్లో కనీస సౌకర్యాల జాడేలేదని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఆరోపించారు. శనివారం అమీనాపురం గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ.. ఉపాధి కూలీలకు తాగునీళ్లే, నీడ కోసం టెంటు, ఫస్ట్ ఎయిడ్ బాక్సులను అందుబాటులో ఉంచాలని చట్టంలో పేర్కొన్నప్పటికీ అధికారులు అవేమీ పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కూలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు రూ.600 కూలి చెల్లించాలని, ప్రభుత్వమే పనిముట్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి దాసరి లింగస్వామి, రంజిత్, వెంకటయ్య, సత్యం అశోక్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

అక్షర దర్బార్, కేసముద్రం : అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకుడు శివారపు శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భారీ వర్షానికి మొక్కజొన్న, వరి పంటలు నీట మునిగి రైతులకు నష్టాన్ని కలుగజేశాయని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక బీమా సౌకర్యాన్ని కల్పించాలని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. అదే విధంగా రైతు పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇచ్చేందుకు చట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. తేమ సాకు చూపెట్టి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

జూన్ 9న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఎస్పీ, అదనపు కలెక్టర్

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జూన్ 9న నిర్వహించే గ్రూప్ –1 ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు టీఎస్ పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు ఆయన శనివారం హైదరాబాద్ నుంచి కలెక్టర్లు, ఎస్పీలు, రీజనల్ కో ఆర్డినేటర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ లో భూపాలపల్లి ఐడీవోసీ నుంచి ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ జూన్ 9న ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించనున్న పరీక్షకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. 17 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, మొత్తం 4473 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్పీ కిరణ్ ఖరే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, రీజనల్ కోఆర్డినేటర్ శ్యామ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి : బీజేపీ

సమావేశంలో మాట్లాడుతున్న రాణా ప్రతాప్ రెడ్డి

అక్షర దర్బార్, చెన్నారావుపేట : వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని నర్సంపేట నియోజకవర్గం బీజేపీ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి కోరారు. శనివారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నారావుపేట , నల్లబెల్లి మండల కేంద్రాల్లో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జీ మోహన్ రెడ్డి ,విష్ణు వర్ధన్ రెడ్డి నియోజవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, కంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతి రెడ్డి

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్–నల్లగొండ–ఖమ్మం జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను గెలిపించాలని నల్లబెల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి కోరారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోనిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. మండలంలోని పట్టబద్రులంతా తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం నర్సంపేట ప్రసార ఇంచార్జీ గాడిపెల్లి యాకన్న, చెడుపాక గణేష్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మాలోత్ రమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మండల ఇన్చార్జీ వంగ రమేష్, నాయకులు బేతి భరత్, పురుషోత్తం, సురేష్, బత్తిని మహేష్, గాజు భిక్షపతి, మాసంపల్లి ప్రభాకర్ పాల్గొన్నారు

నాగరాజుకు ఉత్తమ గురుస్వామి పురస్కారం..

శబరిమలలో పురస్కారాన్ని అందుకున్న నాగరాజు

అవార్డు అందుకుంటున్న నాగరాజు

అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణంలోని శ్రీధర్మ శాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి బొట్ల నాగరాజుకు అరుదైన గౌరవం దక్కింది. అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అధ్వర్యంలో ప్రతీ ఏటా అయ్యప్పస్వామి ధర్మప్రచారం, పూజ కార్యక్రమాల్లో పాల్గొనే గురుస్వాములకు ఉత్తమ గురుస్వామి పురస్కారం అందించే క్రమంలో నర్సంపేట ప్రాంతానికి చెందిన నాగరాజు ఉత్తమ అయ్యప్ప గురు పురస్కార్ అవార్డు అందుకున్నారు. ఇటీవల కేరళ శబరిమలై అయ్యప్ప స్వామి సన్నిధానంలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ అధ్వర్యంలో జరిగిన ఉత్తమ గురు పురస్కార్ అవార్డుల ప్రదానోత్సవంలో ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు బేతి తిరుమల రావు చేతుల మీదుగా నర్సంపేట అలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా, ఆలయ ఇంఛార్జీ రాము సమక్షంలో పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు గురుస్వామి మాట్లాడుతూ 33 ఏండ్లుగా అయ్యప్ప స్వామి దీక్షలో అనేక పూజ కార్యక్రమాల్లో పాల్గని హిందూ ధర్మాన్ని, ధర్మ ప్రచారం చేస్తున్నానని చెప్పారు.

మొదటి ప్రాధాన్యత బీఆర్ఎస్ కే ఇవ్వాలి

- బ్లాక్ మెయిల్ అభ్యర్థి చింతపండు నవీన్
- చెల్లని రూపాయి బీజేపీ అభ్యర్థి..
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అక్షర దర్బార్, పరకాల : వరంగల్–ఖమ్మం–నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో దామెర మండల కేంద్రంలో శనివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగాం ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు సుధీర్ కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ దేనని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఒక ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులకు రూ.4వేల పింఛన్, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిన విషయం మర్చిపోవద్దని, వారికి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మోసకారి అని, అతడిపై 56 కేసులున్నాయని అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వొద్దని సూచించారు. బీజేపీ అభ్యర్థి తన పక్క వారికి కూడా సాయం చేసే వ్యక్తి కాదని అలాంటి వ్యక్తి చెల్లని రూపాయితో సమానమని విమర్శించారు. ఉన్నతమైన విద్యావంతుడు తనతో పాటు ప్రతి ఒక్క విద్యావంతుడు బాగుపడాలని కోరుకునే శ్రేయోభిలాషి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వినికిడి పరీక్ష చేస్తున్న వైద్యుడు

సదరం క్యాంపునకు 119 మంది హాజరు

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం నిర్వహించిన సదరం క్యాంపునకు 119 మంది హాజరైనట్లు డీఆర్డీవో నరేష్ తెలిపారు. వారిలో ఆర్థో 55 మంది, వినికిడి లోపం ఉన్నవారు 18 మంది, మానసిక దివ్యాంగులు 23 మంది, విజబుల్ ఇన్పాక్ట్ కలిగిన వారు 23 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు.

పూడికతీత పనులు పూర్తి చేయండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- గ్రేటర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డీసిల్టింగ్ పరిశీలన

అక్షర దర్బార్, హనుమకొండ: నాలాల్లో పూడికతీత పనులు వేగవంతంగా పూర్తి చేయాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. జీడబ్ల్యూఎంసి పరిధిలోని హన్మకొండ ప్రాంతంలో కొనసాగుతున్న డీసిల్టింగ్ పనుల పురోగతిని శనివారం కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కాకతీయ డిగ్రీ కళాశాల సమీపంలో, హంటర్ రోడ్ జూ పార్క్ ఎదురుగా, నంది హిల్స్ ఏరియా జూలైవాడ ఎస్ టీ హాస్టల్, దర్గా ఖాజీపేట రైల్వే ట్రాక్ వెంబడి, అంబేద్కర్ భవన్ సమీపంలో ప్రెసిడెన్సీ స్కూల్ వద్ద గల నాలా, గుండ్ల సింగారం ప్రాంతాల్లోని నాలాల్లో డీసిల్టింగ్ తో పాటు పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా వారం రోజుల్లో డ్రైన్లు, నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, వర్షాలు కురిసే క్రమంలో వరద నీటికి ఆటంకాలు లేకుండా సక్రమంగా ప్రవాహం కొనసాగేలా చూడాలని, ప్రస్తుతం కొనసాగుతున్న డీసిల్టింగ్ పనులు పక్కగా జరిగితే క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని కమీషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ కృష్ణారావు, సీఎంహెచ్ ఓ డా. రాజేష్, ఈఈ రాజయ్య, డీఈలు రవికుమార్, సంతోష్ బాబు, శివానంద్, అజ్మీరా శ్రీకాంత్, ఏఈలు హరికుమార్, మేనక, విజయలక్ష్మి, వెంకటేశ్వర్లు, సానిటరీ ఇన్ స్పెక్టర్లు అనిల్ కరుణాకర్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీని పరిశీలిస్తున్న బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

హనుమకొండలో కిషన్ రెడ్డి పర్యటన

అక్షర దర్బార్, హనుమకొండ: వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమందర్ రెడ్డి గెలుపు కోసం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం వరంగల్ నగరానికి వచ్చారు. హనుమకొండలోని సత్యం గార్డెన్స్ లో జరిగిన ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. కిషన్ రెడ్డితో పాటు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్, కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణారెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీజేపీ నేతలు ఎం.ధర్మారావు, రావు పద్మ, సీతారాం నాయక్, గంట రవికుమార్, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

పూజలు చేస్తున్న ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ నాయకులు

ఘనంగా కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు..

అక్షర దర్బార్, మల్హర్ : తాడిచెర్లలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, పేదలకు పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కుక్కడపు అశోక్, రేపాల ధనుంజయులు, రేపాల హరీష్, ఒల్లాల ప్రసాద్, కొడిమ్యాల భాస్కర్, కుక్కడపు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, ఒల్లాల నాగరాజు, కోటగిరి శివకృష్ణ పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

అక్షర దర్బార్, వరంగల్: జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్, నేషనల్ హైవే, రైల్వే, ఇరిగేషన్ ప్రాజెక్టుల భూ సేకరణపై సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రాజెక్టుల పనులు త్వరితగతిన పూర్తి చేయటానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రాజెక్టుల వారిగా భూ సేకరణ పూర్తి చేసి అవార్డు పాస్ చేసిన, రైతులకు చెల్లించిన, చెల్లించాల్సిన పరిహారం వివరాలను అధికారులతో చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్ ఓ శ్రీనివాస్, ఆర్డీవోలు సిదం దత్తు, కృష్ణవేణి, కుడా పీఓ అజిత్ రెడ్డి, టిజిఐఐసి జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, ఐఆర్ ఆర్ ఆర్, ఇరిగేషన్, రైల్వే, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పి. ప్రావీణ్య